

## బయో మైనింగ్ ద్వారా చెత్త శుద్ధి

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్
- ఒక కోటి పది లక్షల వ్యయంతో

2

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 19, సెప్టెంబర్ 2024 పేజీలు: 04

# ఆస్పత్రికి వెళ్లే దారేది?



## చెట్టు నరికి ఆస్పత్రి ప్రాంగణానికి అడ్డంగా వేసిన వైనం..

## రోగులకు తీవ్ర ఇబ్బందులు

### సిబ్బంది నిర్వాకంపై సతీష్ యాదవ్ ఆగ్రహం




వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల పట్టణ ఆరోగ్య కేంద్రానికి రోగులు వెళ్లాలంటే దారిని వెతుక్కోవాల్సి వస్తోంది. ఆసుపత్రి ముందు శతాబ్దాల నాటి భారీ వృక్షాన్ని సిబ్బంది నరికి వేయించడంతో నీడ కరువైంది. నరికిన మొద్దులు ఆసుపత్రికి ఎదురుగా అడ్డదిడ్డంగా వేయడంతో వైద్య సేవల కోసం వచ్చే రోగులకు దారి లేకుండా పోయింది. ఈ పరిణామాన్ని కాలనీవాసులు తీవ్రంగా పరిగణిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందిస్తూ వెంటనే ఆసుపత్రికి అడ్డంగా ఉన్న ముద్దులు పక్కకు తప్పించి రోగులకు ఆ సౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు చేపట్టకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఓవైపు వన మహోత్సవం పేరిట ప్రభుత్వం చెట్లను నాటుతుంటే మరోపక్క దశాబ్దాల నాటి భారీ వృక్షాలను అధికారులు కొట్టివేయించడం సరికాదని చెట్టును నరికించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆసత్య ప్రచారాలు

# మానుకోండి..



### దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు..

జనగామ, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-సెప్టెంబర్ 18:

దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,దనల్ల శ్రీరాములు, ఝాన్సిరెడ్డి వ్యక్తిగత సలహాదారుడు విజయెందర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిడ్నాప్లకు,వసూళ్లకు పాల్పడుతున్నారని అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా మా నాయకురాలు పాలకుర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలపై ఆరోపణలు చేస్తున్నారని,అసలు ఆధారాలతో ఏ ఒక్కటీ చూపెట్టిన దాఖలు ఇప్పటివరకు లేవని,ఇసుక దందా,భూకబ్జాలు చేసింది మీరని,మేము ఆధారాలతో నిరూపిస్తామని, మిగతా 2లో..

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో

# విద్యావ్యవస్థ నాశనం

- మంత్రి సీతక్క
- ఒక్క డీఎస్సీ వేయలేదు
- 4,500 స్కూల్స్ మూసివేశారు
- యువత జీవితాలు ప్రశ్నార్థకం అయ్యాయి



2 లో..

# అసత్య ప్రచారాలు మానండి


(మొదటిపేజీ తరువాయి..)

గత ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణ,అక్రమ మైనింగ్ పాల్పడితే ఇప్పుడు మా నాయకురాలు ప్రజలపక్షాన నిలబడి వారి ఆదేశాల మేరకు అక్రమ ఇసుకకు,మైనింగ్ కు బ్రేకులు వేశామని,మా నాయకురాలు ప్రజాసేవకే పాటుపడుతుందని,మీలాగా దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదని,ఇప్పటికైనా మా మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకోసమే పనిచేస్తుందని,ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుచేస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానికి కూడా మా నాయకురాలు వెనుకాడదని,ఓటమిని జీర్ణించుకోకుండా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మాపై చేస్తున్నారని,సొంత డబ్బులతో కాలువలను తీయించి రైతులకు నీళ్ళందిస్తున్న ఘనత మా నాయకురాలిదని,మీదగ్గర ఆధారాలు ఉంటే రండి మేము చర్చలకు సిద్ధంగాఉన్నామని,అంతేగానీ ఎలాంటి ఆధారాలు లేకుండా మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు పెడతామని,పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి చేయడంలో మా నాయకురాలు ముందుంటారని, అసెంబ్లీలో పాలకుర్తి నియోజక వర్గం గురించి అసెంబ్లీలో మాట్లాడింది మా నాయకురాలు అని, ఏనాడైనా మీ నాయకుడు ఒక్కసారైనా మాట్లాడిండా?అది మీరు గమనించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండుకృష్ణ, ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్, నాయకులు ఓడపెల్లి రవీందర్, మహ్మద్ రసూల్, బోనగిరి యకశ్వామి, దొపాటి రవి, రాజేందర్, దేవా నాయక్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



# బయో మైనింగ్ ద్వారా చెత్త శుద్ధి





తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 18

పట్టణ కేంద్రం లో చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీకి త్వరలో అడుగులు పడుతున్నాయని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ హచ్చు త%శీ%డ యందు బయోమైనింగ్ స్థలం పరిశీలించడం జరిగిందని మైనింగ్ ద్వారా శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని చెత్త వ్యర్థాలు వివిధ దశల్లో శుద్ధి అయ్యాక చివరగా వచ్చే బయో ఎర్త్ ను జీవ ఎరువుగా వినియోగించేందుకు ఒక కోటి పది లక్షల రూపాయలతో తొర్రూరు మున్సిపల్ ప్రణాళిక సిద్ధం చేసిందని రోజుకు 350 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేస్తుందని ప్రాజెక్టు మేనేజర్ వెంకట రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. మూడు యంత్రాల ద్వారా రాత్రింబవళ్లు చెత్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. మొదటగా చెత్తను గుట్టలు గుట్టలుగా పేర్చి మైక్రో ఆర్గానిజం కెమికల్ చల్లుతారన్నారు దీనివల్ల వాసన కంట్రోల్ అవుతుందని డి కంపోజ్ మెటీరియల్ డి కంపోజ్ అవుతుందని ఈ బయో మైనింగ్ లో మూడు యంత్రాల ద్వారా 30 ఎం ఎం మెటల్ రాళ్లను వేరు చేస్తుందని సిక్స్ ఎమ్ ఎమ్ బయో సాయిల్ ఆర్డిఎఫ్ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి అటు నుండి వచ్చే సిమెంట్ ఫ్యాక్టరీ కి పంపించడం జరుగుతుందన్నారు ఇలా మూడు దశల్లో వచ్చే వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీ కి పంపిస్తారన్నారు సిక్స్ ఏం ఏం కన్నా తక్కువ ఉన్న వ్యర్థాలు చివరకు సేంద్రియ ఎరువుగా మారతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు

- పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని, లేబర్ కమిషనర్ గంగాధర్..
- ఆల్ ఇండియా జ్యువలరీ హ్యాండ్ మేడ్ వర్కర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ పోటీ..



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 18: ఆల్ ఇండియా జ్యువలరీ హ్యాండ్ మేడ్ వర్కర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జింఖానా క్రీడ మైదానంలో ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో సుమారు జంట నగరాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 8 జట్లు పాల్గొన్నాయి. ఉదయం ప్రారంభమైన ఈ పోటీలు సాయంత్రానికి విజయవంతంగా కొనసాగయి. మొదటి విజేతకు 60వేలు, రెండో విజేతకు 40వేలు ప్రైజ్ మనీ తో పాటు వివిధ ప్రోత్సాహ పథకాలను వివేతలకు అందజేశారు. సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, లేబర్ కమిషనర్ గంగాధర్ తదితరులు ఈ పోటీల్లో క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... నిత్యము బంగారు పనులలో నిమగ్నమై శ్రమిస్తూన్న కార్మికులుగా ఉంటారని, వారికి ఇలాంటి ఆటవిడుపు పోటీలు చాలా ప్రోత్సాహాన్ని ఉత్సవాన్ని అందజేస్తాయని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సమీర్ అల్దర్, షేక్ అబుల్ హుస్సేన్, సుమీర్ హల్దార్, షేక్ అబుల్ హుస్సేన్, అబూ తాహిర్ ముళ్ళ, ఇంతియాజ్ అలీ, మనుష్ కర్మకార్, తన్మాయి, షేక్ జహీర్, సతీష్ పరమని, సుశాంత్ కంజిలాల్, అసోసియేషన్ నాయకులు క్రీడాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ నాశనం

ములుగు, ఫోకస్ న్యూస్-సెప్టెంబర్ 18:

గత 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందని మంత్రి సీతక్క అన్నారు.. కంటైనర్ స్కూల్స్ కంటైనర్ స్కూల్స్ ను ఏజెన్సీ ప్రాంతాలు అయినటువంటి ములుగు జిల్లా లోని బంగారు పెల్లి వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఫారెస్ట్ లో వైల్డ్ లైఫ్ నిబంధనలు అడ్డంకిగా ఉన్నా యని.. కనుక విద్యార్థుల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కంటైనర్ హాస్పిటల్స్, కంటైనర్ పాఠశాలలకు కాంగ్రెస్ పార్టీ రూపకల్పన చేసింద ని.. అయితే పదేళ్ల నుంచి ఒక్క డీఎస్సీ వేయలేదు, ఉద్యోగాల భర్తీ జరగలేదని 4,500 స్కూల్స్ ను ని ర్దాక్షిణ్యంగా మూసివేశారన్నారు. డీఎస్సీ వేసి ఉద్యో గాలు ఇచ్చే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నందు కు జీర్ణించుకోలేని టిఆర్ఎస్ పార్టీ వాయిదా పేరుతో కుట్రకు తెర తీసింది అని అన్నారు.పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో చదువు సత్తుబండలై విద్యార్థు లు గాడి తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో. మహబూద్ జిల్లా ఎంపీ బలరాం నాయక్ భద్రాచలం ఎంపీ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర్ కంటైనర్ స్కూల్స్ కంటైనర్ హాస్పిటల్స్ ను ఓపెనింగ్ చేశారు.



# గణనాథుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- రసూల్ పుర గణనాథుడి లడ్డు 1,45 వేలకు సొంతం చేసుకున్న ఏసూరి కుటుంబ సభ్యులు..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 18:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రసూల్ పురాలో మారుతి వాయమశాల టీం సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుడిని 11 రోజులపాటు నిష్ట నియమాలతో ప్రత్యేక పూజలు చేసిన గణనాథుడి లడ్డూ, వేలంపాట రసవతారంగా కొనసాగింది. చివరకు రసూల్ పుర కు చెందిన బిజెపి నాయకుడు ఏసూరి కుటుంబ సభ్యులు 1 లక్ష 45 వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసూరి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... గణనాథుడి లడ్డును దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఏసురి కుటుంబ సభ్యులు కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు మండపం నిర్వాహకులు బిజెపి నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

◆ ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** భారతదేశానికి కాబోయే భావి భారత ప్రధాని, పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. మహారాష్ట్రకు చెందిన శివసేన ఎమ్మెల్యే తో పాటు ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ లు రాహుల్ గాంధీని బయటికి వస్తే చంపేస్తామంటూ బెదిరింపు వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో వారి దిష్టిబొమ్మను స్థానిక నాయకులతో కలిసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వెంటిలేటర్ పై ఉందన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యుల్లో ఒకరైన రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## బీటీ రోడ్డు పునర్నిర్మాణ పనులకు భూమి పూజ

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లాలోని సోలిపూర్ నుంచి ఖిల్లా గణపురం మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. సుమారు పది కిలోమీటర్ల మేర రోడ్డును బాగు చేసేందుకు రోడ్లు భవనాల శాఖ 6.6 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు మంచి రోడ్డు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్ కు సూచించారు.







# రాహుల్ గాంధీ జోలికొస్తే బీజేపీకి ఉనికి లేకుండా చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నేతల దిష్టిబొమ్మ దగ్ధం

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 18:** జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జోలికి వస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత,పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు,మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ధర్నా చేసి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్విదర్ సింగ్ ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గాడ్స్ వారసుల్లారా ఖబర్దార్ దేశం కోసం ప్రాణాలర్పించి తునకలుగా రక్తం చిందించిన వారసుడు రాహుల్ గాంధీ జోలికొస్తే డీజే నాయకుల ఉనికి లేకుండా చేస్తామని బయట తిరగాలంటే గుండెలో ఉనుకు పుట్టేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మత రాజకీయాల పార్టీ కాదని అన్ని మతాలను అన్ని కులాలను గౌరవించి కలుపుకుపోయే పార్టీ అన్నారు. ఆర్ఎస్ఎస్ ముసుగులో కుల మతాలకు చిచ్చు పెట్టే పార్టీ బిజెపి అని విమర్శించారు. జాతీయ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బిజెపి నాయకుడు ఢిల్లీ రాజధాని నడిబొడ్డున అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించిన ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా ఏమాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి నేతల అహంకారపూరితమైన మాటలను మానుకోవాలని తక్షణమే నరేంద్ర మోడీ దీనికి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, వెంకటాచారి,దొంగరి శంకర్, వెన్నం సోమి రెడ్డి, పాడ్యా రమేష్ నాయక్, అరవింద్,ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్,జలగం వెంకన్న,ఇమ్మడి శ్రీనివాస్, అభిరామ్, బోలగాని శ్రీనివాస్, మేఘ్యు నాయక్, రంగయ్య, దేవుడు, మధు, చంటి పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో 41 కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ పోస్టులకు తాత్కాలిక పద్ధతిన దరఖాస్తులకు ఆహ్వానం

**అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-సెప్టెంబర్ 18:** నాగర్ కర్నూల్ జిల్లా యందు ఈ క్రింద తెలిపిన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో భోదించుటకు 2024-25 విద్యా సంవత్సవరంను తాత్కాలిక ప్రతి ప్రతిపాదికన (41) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయ పోస్ట్ లను బర్తీ చేయుటకు గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడును స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళాఅభ్యర్థులు మాత్రమే అర్హులు, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదివిన అభ్యర్థులు, స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడుదురు. %+ూ.మీా చీశీ%.45 గిరిజన సంక్షేమ శాఖ విద్యా సర్విస్ నిబంధనల ప్రకారం ఈ తెలుగు 1,హిందీ 6, ఇంగ్లీష్ 5,గణితము 6, భౌతిక శాస్త్రము 4,జీవశాస్త్రము 8,సాంఘిక శాస్త్రము3, ఫిజికల్ డైరెక్టర్ 1, హెచ్ పి టీ 1,ఎస్ జీ టీ 6 తెలిపిన సబ్జెక్టు లకు టెట్ ఉత్తీర్ణతతో పాటు, ఇతర విద్యాఅర్హతలను పరిగాణలోనికి తీసుకొనబడును. విద్యాఅర్హతలు కలిగి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన అభ్యర్థులను మెరిట్ మరియు డెమో ద్వారా ఎంపిక చేయబడును. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరి తేదీ 23 సెప్టెంబర్ 2024 సాయంత్రం 5:00 గంటల వరకు పూర్తి సమాచారం కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం నాగర్ కర్నూల్ %ఖీ%27 (జిల్లా కలెక్టర్ రేట్ రూమ్ నందు సంప్రదిచగలరు. అర్హత గల అభ్యర్థులు సరైన దృవ పత్రాలతో దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం నాగర్ కర్నూల్ నందు సమర్పించగలరు.



## నరసింహ కుటుంబానికి అండగా ఉంటా

### ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి..

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** మండల పరిధిలోని మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు సైకిల్ నరసింహ మంగళవారం మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహ భార్య లక్ష్మి ముగ్గురు కూతుళ్లను ఓదార్చారు. లక్ష్మికి కొంత ఆర్థిక సాయం చేసి పెద్ద కుమార్తెకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మరో ఇద్దరు కూతుళ్లకు నాణ్యమైన విద్యను అందేలా కృషి చేస్తానని చెప్పారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గట్టు మన్యం, నాగరాజు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి గట్టు దయాకర్ గట్టు బాబురావు ఆటో రాములు యాదవ్ గట్టు రాజు బుచ్చి లింగం పెద్ద సత్తిరెడ్డి కాజా శ్రీను నాగన్న గట్టు పెంటన్న గట్టు భగవంతు గట్టు ధనుంజయ్ గట్టు రమేష్ జానంపల్లి మన్యం గట్టుకొండన్న గట్టు వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్
గురువారం 19, సెప్టెంబర్ 2024





# బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం..

- మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గంలో ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందసాని సురేష్ ఆదేశాల మేరకు

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 18:**

ఈరోజు పెద్దవంగర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతల వైఖరికి నిరసనగా ధర్నా,చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పెద్దవంగర అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వంపై ఎప్పటికప్పుడు బిజెపి నాయకత్వం విషం చిమ్ముతు వారి యొక్క అహక్కసను కక్కుతూ విషపూరితమైన మాటలను అహంకారపూరితమైన మాటలను దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వారి యొక్క హక్కర్న్ను వెళ్లగకుతున్నారని ఇలాంటి చర్యలకు వైఖరికి పాల్పడితే మాత్రం ఉపేక్షించేదే లేదని తగిన గుణపాఠం చెప్పు తీరుతామన్నారు, నిన్న ఢిల్లీ రాజధాని నడిబొడ్డున మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు తన్వీన్దర్ సింగ్ ఆరా ఐసీసీ అగ్రనేత, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మీ నానమ్మ కు పట్టిన గతినే నీకు పడుతుందని ఒక పబ్లిక్ మీటింగ్ లో బెదిరించారు. ఇలా ఒక జాతీయ పార్టీ నేతను, ప్రధాన ప్రతిపక్ష నేతను బీజేపీ నాయకుడు బెదిరించిన ప్రధాని మోడీ కానీ హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఏ మాత్రం స్పందించక పోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాలు, దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్రమాన్ని బీజేపీ నేతల తల అహంకారపూరితమైన మాటలను మానుకోవాలి తక్షణమే నరేంద్ర మోడీ దీనికి బాధ్యత వహించే క్షమాపణ చెప్పాలి. బిజెపి గాడ్సే వారసుల్లారా ఖబర్దార్ జాగ్రత్త, దేశం కోసం ప్రాణాలర్పించి తునాతునకలుగా రక్తం చిందించిన వారసుడు రాహుల్ గాంధీ జోలికొస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేస్తాం, బయట తిరగాలంటే గుండెల్లో ఉనుకు పుట్టేలా చేస్తాం కాంగ్రెస్ పార్టీ అంటే మత రాజకీయాల పార్టీ కాదు అన్ని మతాలను అన్ని కులాలను గౌరవించి కలుపుకుపోయే పార్టీ, మీలాగా ఆర్ఎస్ఎస్ కంచి పోషించే కులమతాలకు చిచ్చు పెట్టించి హిందూ కులస్తులలో ఒక భయంకరమైన నినాదాలు తీసుకొస్తున్నటువంటి బిజెపి గుండాలకు బిజెపి నాయకులకు హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాను, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పన్నీర్ వేణు, లింగమూర్తి, అన్నపురం వినోద్, ముత్తినేని శ్రీనివాస్, సంకపల్లి రవీందర్ రెడ్డి,సంపత్, బానోత్ వెంకన్న,గోపాల్, సోమన్న నాయక్, రాంబాబు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ..






**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 18:**

మండల పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ అమ్మాపురం గ్రామ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి తాత స్వతంత్ర సమరయోధులైన ముద్దం చెన్న కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం జరిగిన దశదినకర్మలో భాగంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కంఠయపాలెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తొర్రూర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ లేక కంఠయపాలెం రోడ్డులో చెత్త వేసే సరికి అరుపుతట్టు కిందపడి హాస్పిటల్లో మృతిచెందగా గురువారం కంటాయపాలెం గ్రామానికి చెందిన రమేష్ కుటుంబాన్ని గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.. అంతేకాకుండా ప్రభుత్వ పరంగా కూడా ఆదుకోవాలని అధికారులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫోన్ లో మాట్లాడారు. వారి వెంట నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు గారు, మాజీ మండలం ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య గారు, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ గారు పట్టణ మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్ కుర్ర శ్రీనివాస్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి గారు, ధరావత్ జై సింగ్, శీలం లింగన్న గౌడ్ , లేగల వెంకటరెడ్డి,మహంకాళి భూపతి, బాలు నాయక్ అరుణ్ నాయక్, తోరూర్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు తదితరులు ఉన్నారు.





## లారీ ఢీకొని మహిళ మృతి



**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింన ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే నల్లకుంట ప్రాంతానికి చెందిన నీతా (35)తమ పిల్లల్ని జాన్సర్ గ్రామర్ స్కూల్లో వదిలి తిరిగి వెళుతున్న క్రమంలో నాచారం హెచ్ఎంటి కమాన్ వద్ద గ్యాస్ లోడుతో వస్తున్న లారీ ఢీకొట్టడంతో లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు లారీ డ్రైవర్ నరేష్ (32)ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.



## హిందీ ఉపాధ్యాయుడు గౌసుద్దీన్‌కు ఘన సన్మానం

**బోనకల్లు, (నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి, మాగి ముఖేష్)-సెప్టెంబర్ 18:** మండల పరిధిలో ని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవం పురస్కరించు కొని హిందీ ఉపాధ్యాయులు ఎండి గౌసుద్దీన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామాల పుల్లయ్య శాలువతో సత్కరించి, బహుమతిని ప్రధానం చేశా రు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పుల్ల య్య మాట్లాడుతూ హిందూ యొక్క ప్రాముఖ్యతను గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## గోవిందపురం (ఎల్) పంచాయతీ కార్యదర్శిగా మురళి బాధ్యతలు

- నూతన గ్రామ కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన ఇరుగు జానేష్

**బోనకల్లు, (నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్)-సెప్టెంబర్ 18:**

గోవిందపురం ఎల్ గ్రామపంచాయతీ కార్యదర్శులు మన గ్రామం గోవిందపురం గ్రామానికి మంగళవారం నాడు కె మురళి బాధ్యతలు స్వీకరించారు.ఈ గ్రామంలో తమరు కంటే ముందుబీ ముగ్గురు కార్యదర్శులుగా పని చేసి ఉన్నారు.మీరు కూడా ఇదే మన గ్రామం అని ఈ గ్రామాన్ని మంచి అభివృద్ధి పనులు ముందుండాలని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా అందరికీ మంచివాడిగా అందరితో కలిసి ఒక కుటుంబ సభ్యులారా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగు జానేసు మా గ్రామ సెక్రెటరీ మురళి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.